

సంగీతానికి ఉద్ధానం పుట్టినిల్లు : ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్

విశాలాంధ్ర - కవిటి : త్యాగరాజు శాస్త్రీయ సంగీతానికి ఉద్దాన ప్రాంతం పుట్టినిల్లులాంటిదని ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. ఈ మేరకు ఆదివారం గొండ్యాలపుట్టుగలో త్యాగరాజు ఆరాధన ఉత్సవాలు మరియు బీజెఎన్ సంగీత పాఠశాల 5వ వార్షికోత్సవంలో ప్రభుత్వ విప్ అశోక్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశ నుండి కళలను అలవాటు చేసుకోవాలని కోరారు. త్యాగరాజు పంచరత్న సేవ, పాఠశాల విద్యార్థుల సంగీత ప్రదర్శన, కూచిపూడి, భరతనాట్య నృత్యాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు బెందాళం. రమేష్, పాఠశాల అధ్య క్షులు రెల్ల.జోగారావు నాయుడు, పండి.తిరుపతిరావు, పండి దేవేంద్రమూర్తి, పిరియా. నర్సింగరావు, దుద్ది ధర్మారావు, గొండ్యాల కృష్ణారావు, రవి తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షాను మంత్రి మండలి నుంచి బర్తరఫ్ చేయాలి

రాష్ట్ర పర్యటనను నిరసనతో వ్యతిరేకించిన వామపక్షాలు, ప్రజా సంఘాల నాయకులు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై రాజ్యసభలో అవమానకరమైన, అప్రతిష్టాకరమైన వ్యాఖ్యలను చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను మంత్రి మండలి నుంచి బర్తరఫ్ చేయాలనీ ఆంధ్రప్రదేశ్ లో అమిత్ షా పర్యటనను వ్యతిరేకిస్తూ వామపక్ష పార్టీల రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఆదివారం వామపక్షాలు, పలు ప్రజా సంఘాలు శ్రీకాకుళం జిల్లా కేంద్రం అంబేద్కర్ జంక్షన్ వద్ద నిరసన తెలియజేశాయి. అంబేద్కర్‌ను అభిమానించేవారిని ఎగతాళి చేస్తూ, " అంబేద్కర్ జపం చేయడం ఫ్యాషన్‌గా మారిందని, ఆ జపం ఏదో దేవుడిని తలుచుకుంటే స్వర్గమన్నా వచ్చేదంటూ.." అత్యంత అభ్యంతరకరంగా అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు పెల్లుబికుతున్నాయని వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు అన్నారు. దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తినా కేంద్ర బిజెపి వైఖరిలో మార్పు లేదని విమర్శించారు. అన్ని తరగతుల, వర్గాల ప్రజానీకం, సామాజిక, ప్రజా సంఘాలు బిజెపి కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, సిపిఐ (ఎం.ఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిక్కాల గోవింద రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.కృష్ణమూర్తి, కే.మోహన్ రావు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గాసి గణేష్, ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) జిల్లా అధ్యక్షురాలు సవలాపురపు కృష్ణవేణి, జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు కొత్తకోట అప్పారావు, పలు ప్రజా సంఘాల నాయకులు గోవర్ధన్ రావు, యల్.మహేష్, మురళి, రాజు పాల్గొన్నారు.

సోంపేట నుంచి బుడార్సింగి వరకు ఆర్టీసీ బస్సులు నడపాలి

విశాలాంధ్ర - సోంపేట : మండలంలో సోంపేట నుంచి పొత్తంగి మీదుగా బుడార్సింగి వరకు పల్లెవెలుగు ఆర్టీసీ సర్వీసులు కొనసాగించాలని ఆదివారం కొర్లాం జాగృతి స్వచ్ఛంద సేవా సంస్థ తరపున ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విప్ బెందాళం అశోక్‌కు ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. బుడార్సింగి నుంచి సోంపేట వెళ్లాలంటే పొత్తంగిలో దిగి బస్సు మారాల్సి వస్తుందని నిత్యం వ్యాపారాలకు, ఆసుపత్రులకు, విద్యాసంస్థలకు పోవాలంటే మిక్కిలి ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుందని తెలిపారు. తక్షణమే నూతన సర్వీసులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాగృతి వ్యవస్థాపకులు రాంబుడ్డి గణపతి, రాంబుడ్డి జానకిరావు, పెద్దింటి సోమేశ్వర రావు, సంగారు ఢిల్లీరావు, పెద్దింటి జోగారావు, సంగారు రామస్వామి, సివంగి సోమేష్ కలిపిల్లి సుధాకర్ పాల్గొన్నారు.

ఆశోకం గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దండి

విశాలాంధ్ర - జలుమూరు : సారవకోట మండలం గుమ్మపాడు పంచాయతీ ఆశోకం గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా ప్రభుత్వం ప్రకటించాలని పలు ప్రాంత ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. భూ మట్టానికి వేలాది మీటర్ల ఎత్తులో చుట్టూ కొండలు చక్కనైన పచ్చని వృక్షాలు, వింత వింత మొక్కలు ఇక్కడ పర్యాటకులకు దర్శనమిస్తున్నాయి. కేవలం 6 కుటుంబాల నివసిస్తున్న ఈ గ్రామం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది. ప్రముఖ పుణ్యక్షేత్రం సింహాచల లక్ష్మీనరసింహస్వామి ఇక్కడే ఈ ప్రాంతంలోనే అవతరించవలసి ఉందని అనివార్య కారణాల వలన సింహాచలం ప్రాంతానికి నరసింహ స్వామి అవతారం వెళ్లిందని గిరిజనులు తెలిపారు. ఇప్పటికీ నరసింహస్వామి కోనేరు జలరాయి ఇక్కడ ఉంది. ఈ కొండపై నుండి చూస్తే అనేక గ్రామాలు కనిపిస్తాయి. పైనాపిల్ పంట అరటి కోనేరులో చక్కనైన రకరకాల కలవ పువ్వులు ఎంతో అందాన్ని కల్పిస్తున్న ఈ గ్రామాన్ని పర్యటన కేంద్రంగా గుర్తించాలని కోరుతున్నారు. వందల మీటర్ల పొడవు గల సిమెంట్ రోడ్డు ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కనుక అనేక వాహనాలు సునాయాసంగా కొండపైకి వెళుతున్నాయి. ఉన్నత అధికారులు ప్రజాప్రతినిధులు పరిశీలించి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరుతున్నారు సారవకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ ఈ విషయాన్ని స్థానిక శాసనసభ్యులు బగ్గు రమణమూర్తిని జిల్లా కలెక్టర్ ను కోరినట్లు స్పష్టం చేశారు.

జీడి రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

విశాలాంధ్ర - పలాస : ఎన్నికల ముందు జీడి రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని జీడి రైతు సంఘం కన్వీనర్ తిప్పల అజయ్ కుమార్ అన్నారు. ఆదివారం వజ్రపు కొత్తూరు మండలం బైపల్లి గ్రామంలో కోనేరు కామేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన జీడి రైతుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీడి మద్దతు ధర అంశంపై పలాస ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష అసెంబ్లీలో ప్రస్తావించినప్పటికీ, ఇంత వరకు కార్యరూపం ధరించి జీవో విడుదల కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జీడి సీజన్ ప్రారంభం కానున్న తరుణంలో ఎన్నికల్లో జీడి రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసే దిశగా శాఖపరమైన చర్యలను ప్రారంభించాలని కోరారు. ఇదే అంశంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చన్నాయుడుతో జీడి రైతు ప్రతినిధులు చర్చలు సరిపేందుకు పలాస ఎమ్మెల్యే శిరీష గతంలో ఇచ్చిన మాట ప్రకారం చొరవ చూపాలని కోరారు. ఈ సమావేశంలో కోనేరు రమేష్, బత్తిని లక్ష్మీనారాయణ, వాసుపల్లి సాంబమూర్తి, అంబటి రామకృష్ణ, కొర్ల హేమారావు చౌదరి, జోగి అప్పారావు, తెప్పల చాణక్య, బొంపల్లి శివకుమార్, గుల్ల ఈశ్వరరావు, సానా కృష్ణారావు తామాడ పోలయ్య మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

తిలారు రైల్వే స్టేషన్‌కి వెళ్లాలంటే నరకం చూస్తున్నాం... ప్రయాణికుల వేదన

విశాలాంధ్ర - జలుమూరు : అనేక ప్రాంతాల నుండి సంక్రాంతి పర్వ దినాలకు స్వగ్రామాలకు చేరుకున్న పలువురు తిరిగి ప్రయా ణాన్ని తిలారు చేరాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నామని పలువురు ప్రయాణికులు వాపోతున్నారు. తిలారు రైల్వే గేటు వద్ద ఫ్లైఓవర్ వంతెన నిర్మాణ పనులు జరుగుతున్నందున చల్లవానిపేట జంక్షన్‌లో తిలారు వెళ్లకుండా ట్రాఫిక్ బందు చేసినందున అనేక ఇబ్బందులు పడుతున్నామని చుట్టూ తిరిగి వెళ్ళడం కష్టమవుతుందని సంక్రాంతి పర్వదిన సందర్భాల్లో సుమారు 15 రోజులుగా ఇలా ట్రాఫిక్ బంద్ చేయడంపై అనేక ప్రాంత ప్రయాణికులు వాపోతున్నారు. ఒకరోజు రెండు రోజులు నిలుపుదల చేసి మళ్లీ పనులు చేపడితే బాగున్ను కదా అని ప్రయాణికులు కోరుతున్నారు.

మృతుని కుటుంబాన్ని ఎమ్మెల్సీ నర్తు పరామర్శ

విశాలాంధ్ర - కవిటి : మృతుని కుటుంబాన్ని ఎమ్మెల్సీ నర్తు రామారావు ఆదివారం పరా మర్శించారు. కవిటి మండలం శిలగాం గ్రామా నికి చెందిన సిహెచ్.సింహాద్రి ఇటీవల అనా రోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని ఎమ్మెల్సీ నర్తు రామారావు పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

అ'పూర్వ' కలయిక

విశాలాంధ్ర - కవిట : మండలంలోని రాజపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1996- 2001 విద్యా సంవత్సరంలో 6 నుండి 10వ తరగతి వరకు చదువుకున్న బాల్యమిత్రులు ఆదివారం ఆ పాఠశాల వద్ద కలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాప కలను నెమరు వేసుకుని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా అప్పటి గురువులను సత్కరించారు.

ఫిబ్రవరిలో 12వ పిఆర్‌సి ఆర్థిక బకాయిలపై పోరాటం చేస్తాం!

యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వేంకటేశ్వర్లు

విశాలాంధ్ర - నరసన్నపేట : 2023వ సంవత్సరం జూలై 1వ తేదీ నుండి రావాల్సిన 12వ పి.ఆర్.సిపై ఇంత వరకూ ఎలాంటి చర్యలు తీసుకోవటం పట్ల తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నామని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని యు.టి.ఎఫ్ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. శనివారం సాయంత్రం శ్రీకాకుళం యు.టి.ఎఫ్ జిల్లా కార్యాల యంలో ఆఫీస్ బేరర్స్ సమావేశం యు.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు, ఎల్.బాబూరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యు.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎన్.వేంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన రూ.20వేల కోట్లు ఆర్థిక బకాయిలు ఇవ్వకుండా ఆర్థిక ఇబ్బందులకు గురి చేసిందని తెలిపారు. ప్రభుత్వం మారితే బకాయిలు అన్నీ వస్తాయని, ఆశించిన వారికి తీవ్ర నిరాశకు గురి చేసిందని అన్నారు. 12వ పిఆర్‌సి కమీషన్ ఛైర్మన్‌ని కూడా నియామకం చేయకుండా, ఐఆర్‌ని ప్రకటించ కుండా కాలం గడిచిపోతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం 12వ పిఆర్‌సి ప్రకటన 30 శాతం ఐఆర్, ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక అంశాలపై ఫిబ్రవరి నుండి మండల, పట్టణ స్థాయి. జిల్లా స్థాయిల్లో సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. అప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోతే జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, బమ్మిడి శ్రీరామమూర్తి, గౌరవ అధ్యక్షులు, వై.వైకుంఠరావు, సహ అధ్యక్షులు, కె.దాలయ్య, బి.ధనలక్ష్మి, కోశాధికారి, బి.రవికుమార్, కార్యదర్శులు, జి.సురేష్, హెచ్.అన్నాజీరావు, జి.నారాయణరావు, టి.వి.టి భాస్కర్‌రావు తదితరులు ఉన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానం

విశాలాంధ్ర - మందస : యాదవ ఎంప్లాయిస్ సొసైటీ గ్రూప్ ఆధ్వర్యంలో గ్రూప్ అధ్యక్షులు డొక్కరి ధనుంజయ అధ్యక్షతన ఆదివారం మందస మండలం అంబుగాం పంచాయతీ పెద్ద లింబుగం గ్రామంలో యాదవ కుల కుటుంబంలో ఎంబీబీఎస్, ఐఐటి, ఎన్ఐటి మరియు గ్రూప్ వన్ గ్రూప్ టూ సెలెక్ట్ అయిన విద్యార్థులు, నర్తు హరికృష్ణ ఎంబిబిఎస్, నర్తు మధులత ఎంబిబిఎస్, మద్దిలి ప్రియాంక ఎంబీబీఎస్, కడమటి లోకేష్ ఎంబీబీఎస్, పిలక దివ్యాంజలి ఎంబిబి ఎస్, కర్రీ రాజేష్ ఎంబిబిఎస్, బంగారు రాజగిరి ఐఐటి, కడియాల నిఖిల్ ఐఐటి, కొల్లి రాహుల్ ఐఐటి, బందాపు శ్రీనిధి ఇండియన్ నేవీ, మండల రేష్మ, మండల సుష్మ, ఈ సెలెక్ట్ అయిన విద్యార్థులతో పాటు వారు తల్లిదండ్రులకు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మందస ఎంపీపీ డొక్కరి దానయ్య, మాజీ జెడ్పిటిసి సభ్యులు అందాల శేషగిరిరావు, మాజీ ఎంపీపీ దాసరి తాత రావు, ఎంపీటీసీ కోరికల వల్లభ రావు, సర్పంచ్ కరగాన వాసు, వైఈఎస్ గ్రూప్ కోశాధికారి కుర్రాయి రామారావు మాస్టారు, పూస రమణమాస్టర్. డొక్కరి జనార్ధన్ మాస్టారు, దాసరి ఈశ్వరరావు మాస్టారు, డొక్కరి భాస్కరరావు మాస్టర్, మామిడి శ్రీనివాసరావు మాస్టారు, గ్రామ పెద్దలు బతకల చంద్రయ్య, శాలిన లక్ష్మీనారాయణ, పులారి హరికృష్ణ, తలగాన రాజశేఖర్, బదకల తివ్వయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతులకు కృషి : ఎంపీపీ పద్మ ప్రకాష్

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా కృషి చేస్తున్నామని మండల పరిషత్ అధ్యక్షురాలు కడియాల పద్మ ప్రకాష్ అన్నారు. ఈ మేరకు ఆదివారం మండలం లోని సహలాల పుట్టుగ గ్రామ పంచాయతీలో గల పరిగి వీధిలో 15వ ఆర్థిక సంఘ నిధులు రూ.1,50 లక్షలతో నిర్మించనున్న మోటార్ బోరు పనులకు ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ మండలంలోని అన్ని గ్రామాలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ ప్రతినిధి రవి, ఎంపీటీసీ ప్రతినిధి మురళి, మాజీ సర్పంచ్ భగవాన్ ప్రధాన్, గొర్లపాడు సర్పంచ్ ప్రతినిధి వల్లయ్య, దట్టి అజయ్, చంద్రమణి, తులసయ్య, గ్రామ పెద్దలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రణస్థలం : మండల పరిధిలోని కొచ్చెర్ల పంచాయతీకి చెందిన జీరు గడ్డయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు రూ.61,245 లను ఆదివారం ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వర రావు (ఎన్ఈఆర్) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన, బీజేపీ నాయకులు జీరు గురునాద్ రెడ్డి, బస్వా ఈశ్వరరెడ్డి, లంక నారాయణరావు, గొర్లె శ్రీహరి, మహంతి అనంత జీరు అప్పన్నారెడ్డి పాల్గొన్నారు.

నేటి నుంచి ఉచిత పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర - ఆమదాలవలస : మండలంలో సోమవారం నుంచి జనవరి 31వ తేదీ వరకు ఉచిత పశువైద్య శిబిరాలు ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. ప్రస్తుతం వద్దకు శాఖ ఆధ్వర్యంలో కొత్త వలస, అక్కులపేట, ఆముదాలవలస ఏడి సెంటర్ నుంచి ఉచిత పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేయనున్నారు. సోమవారం ఆక్కులపేట లో శిబిరం ప్రారంభించనున్నారు. పశు ఆరోగ్య శిబిరాలకు సంబంధించి పోస్టర్లు, కరపత్రాలు శనివారం విజయవాడలో సంబంధిత శాఖ మాత్యులు కింజరాపు అచ్చం నాయుడు ఆధ్వ ర్యంలో అమరావతి క్యాంపు కార్యాలయంలో విడుదల చేశారు. మండలంలో రెండు టీములుగా సోమవారం నుంచి జనవరి 31వ తేదీ వరకు 11 రోజులపాటు ఉచిత బస్సు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నారు. పశువుల గర్భకోశ వ్యాధి చికిత్స, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందుల పంపిణీ, పశు యాజ మాన్యాలపై శాస్త్రీయ అవగాహన సదస్సులు నిర్వహించనున్నారు.

మందస : పాడి రైతులు పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారులు దువ్వాడ శ్రీకాంత్, కిల్లి ఉమా భారతిలు కోరారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల20 నుంచి 31 వరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో గల పశు సంవర్ధక శాఖ సిబ్బందితో రెండు బృందాలు ఏర్పాటు చేసి వివిధ గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం ఈ శిబిరాలను నిర్వహిస్తారని వారు తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరాలలో పశువైద్య చికిత్సలు, గర్భకోశ వ్యాధులకు చికిత్స, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తారని తెలియజేశారు.

విద్యుత్తు సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం జగతి గ్రామ పంచాయతీ పరిధిలో గల వ్యవసాయ కనెక్షన్లు మరామత్తులు చేయించాలని జగతి గ్రామానికి చెందిన రైతులు ఆదివారం ప్రభుత్వ విప్ డాక్టర్ బెందా ళం అశోక్‌కు రామయ్యపుట్టుగలోని తన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పొలాలకు బొరివంక సబ్‌స్టేషన్ నుండి విద్యుత్తు వస్తుంది. ఆ లైన్లు అన్ని మరామత్తులకు గురైనవి. గత ఆగస్టు నెలలో దానికి సంబంధించిన స్థంబాలు,ఇతర ముడి సరుకులు వచ్చాయి. అయితే అప్పుడు దమ్ముల సమయం కావడంతో పనులు చేయలేకపోయారు. ప్రస్తుతం ఆ పనులు పూర్తి చేసి వ్యవసాయానికి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.దీనిపై ప్రభుత్వ విప్ ఉన్నతాధికారులకు ఫోన్లో సంప్రదించి సమస్యను వివరించారని తక్షణమే మరామత్తులు చేయుటకు చర్యలు తీసు కున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో రైతులు భావన.నారాయణమూర్తి, భావన. సీతా రామమూర్తి, తమరాల.హరినాథ్, పిరియ. వెంకటరమణ, బెందాళం శరత్ బాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వేమన జయంతి వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : తత్వవేత్త కవి వేమన జయంతిని పురస్కరించుకొని శ్రీకాకుళం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివారం ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు గొండు శంకర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పాల్గొని వేమన ఆదర్శాలను గుర్తుచేసుకొని, స్మరించుకున్నారు. శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ తేట తెలుగు పదాలతో ఆట వెలది లో పద్యాలను రాస్తూ అన్ని సామాజిక అంశాలలోని లోపాలను ఎత్తిచూపుతూ సమాజాన్ని మేల్కొలిపిన వేమన అందరికీ స్ఫూర్తిదాయకులు అని వారు అభిప్రాయపడ్డారు. వేమన పద్యాలు సరళమైన భాషలో ఉంటూ నాటినుండి నేటి వరకు సమాజంలో చైతన్యాన్ని కలిగించాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. తొలుత వేమన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వరరావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి సూర్యనారాయణ, చక్రవర్తి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది, శీర రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

తిలారు ఒకటో ప్లాట్ఫారంపై రైలు నిలుపుదల చేయాలి

విశాలాంధ్ర - జలుమూరు : మండలం తిలారు రైల్వే స్టేషన్ ఒకటో ప్లాట్ఫారంపై విశాఖ నుండి వచ్చే రైలు పలాస నుండి వచ్చే రైలు నిలుపుదల చేయాలని పలు ప్రాంత ప్రయాణికులు కోరుతున్నారు. ఇక్కడ ఆగే సికింద్రాబాద్, భువనేశ్వర్ పూరి తిరుపతి రైలు రెండో ప్లాట్ఫారంలో నిలుపుదల చేస్తున్నందున సీనియర్ సిటిజన్స్ గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలు ప్లాట్ఫారం నుండి బయటకు రావడానికి నానా అవస్థలు పడుతున్నారని పలువురు ప్రయాణికులు స్పష్టం చేశారు. జిల్లాలో ఉన్న కేంద్ర రాష్ట్ర మంత్రులు ఒక్కసారి ఆలోచించి అటువంటి ప్రయాణికుల బాధలను తీర్చాలి అంటే ఒకటో ప్లాట్ఫారంపై రైలు నిలుపుదల చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఒకటో ప్లాట్ఫారం పై నిత్యం గూడ్స్ రైళ్లు నిలుపుదల చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రయాణికుల బాధను తీర్చాలని పరిశీలించి పరిష్కరించాలని టెక్కలి నరసన్నపేట నియోజకవర్గ పరిధిలో అనేక గ్రామాల ప్రయాణికులు కోరుతున్నారు.

నిర్లక్ష్య వైఖరితో రోగులకు అంటీ-ముట్టని ప్రభుత్వ వైద్యం

- ధనమే మూలం అప్యాయతే ప్రధానంగా ప్రైవేట్ హాస్పిటల్స్

- సమయపాలన పాటించని వైద్య సిబ్బంది

- ఉన్నతాధికారుల, మంత్రుల మాటలు లెక్కచేయని ప్రభుత్వ వైద్యులు

విశాలాంధ్ర - టెక్కలి : ప్రభుత్వ ఆసుపత్రులు అలంకార ప్రాయంగా మారాయి. వీటిపై పర్యవేక్షణ లేకపోవడంతో సిబ్బంది రోగులకు వైద్యం చేసే తీరే మారిందట. కొందరు వైద్యులు మరియు వైద్య సిబ్బంది విధులకు కూడా హాజరు కావడం లేదట. మరికొందరు సమయపాలన పాటించటం కూడా మర్చిపోయారట. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగులకు చేతినాడి చూడకుండానే చీటీ వైద్యం చేస్తున్నారట. వైద్యులు ఏ ఒక్కరూ పట్టించుకోవటం లేదని రోగులు ఆరోపిస్తున్నారు. ఇది టెక్కలి డివిజన్‌లోని జిల్లా ఆసుపత్రిలో పరిస్థితి...

వివరాల్లోకి వెళితే... టెక్కలి మండల పరిధిలో అత్యున్నత స్థాయిలో జిల్లా ఆసుపత్రిలో నెలకొంది. ప్రతి చోట ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు మరియు వైద్య సిబ్బంది విధులు నిర్వహించాలి. కానీ టెక్కలి జిల్లా ఆస్పత్రిలో మాత్రం ఆ పరిస్థితి కనిపించడం లేదట, మొక్కుబడిగా వచ్చి వెళ్ళిపోతున్నారంట. ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది బాధ్యతగా విధులకు వచ్చేటప్పుడు, విధులు నుండి వెళ్లేటప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలి. అలాంటి నమోదు ప్రక్రియ ముఖ్యమోలుగుతూ నడుస్తుంది. ఇందుకు నిదర్శనం ఇటీవలే ఆసుపత్రిలో జరిగిన కొన్ని సంఘటనలే ఆధారంగా పరిగణలోకి తీసుకోవచ్చు...

- ఇక వైద్యుల పరిస్థితికి వస్తే... మండల కేంద్రంలో ఉన్న జిల్లా ఆసుపత్రి కి కేంద్రం నలుమూలల నుండి రోజుకు పదుల సంఖ్యలో రోగులు తాకిడి ఉంటుంది. సీజనల్ రోగుల విషయంలో ఆ సంఖ్య ఎక్కువ అవుతుందే గాని తగ్గదు. అయితే సమయానికి రావలసిన వైద్యులు సమయపాలన పాటించకపోవడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చిన రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు ఆరోపిస్తున్నారు. ఉదయం 10:00 గంటలకు నామకానికి మొదలుపెట్టి గంట గడిచేసరికి ఏ డాక్టర్ ఆసుపత్రిలో ఉంటున్నారు లేక తమ సొంత లేదా ప్రైవేట్ క్లినిక్ లో ఉంటున్నారో, ఎటు వెళ్ళిపోతున్నారో తెలియటం లేదని చెబుతున్నారు. ప్రభుత్వం వైద్యులకు లక్షల్లో జీతాలు ఇస్తుంటే అవి అందుకుంటూ... వారి చూపు మాత్రం మరొకవైపు మళ్లుతున్నట్లు ఉందని రోగులు అనుకుంటున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు ఆసుపత్రి చుట్టుపక్కల్లో ఉన్న ప్రైవేట్ క్లినిక్ లో పనిచేయటం వలనే ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్లక్ష్యం జరుగుతుందని రోగులు మరియు వారి కుటుంబీకులు మాటల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో చెయ్యి కూడా తాకని వైద్యులు... ప్రైవేట్ క్లినిక్కుల్లో ఎంతో ప్రేమతో ఆదరిస్తున్నారని రోగులు గుసగుసలాడుతున్నారు. ప్రభుత్వం కోట్ల రూపాయలతో ఆసుపత్రులను అభివృద్ధి చేస్తుంటే... వైద్యులు, వైద్య సిబ్బంది మాత్రం విధులు సక్రమంగా నిర్వహించకపోవడమే ప్రభుత్వ ఆసుపత్రులకు రోగులు రావాలంటే ఆలోచిస్తూ తప్పనిసరి పరిస్థితిలో వస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు విధులకు సమయాన్ని కేటాయించి రోగులకు సరైన వైద్యం అందించలేక పోతున్నారు, కానీ ప్రైవేట్ క్లినిక్‌కి వెళ్ళగానే త్వరితగతిన నిమిషాల వ్యవధిలో రోగులకు సంబంధించిన రోగ నిర్ధారణ, వ్యాధి చికిత్సను అందజేస్తున్నారట. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుడు రాసిన టెస్టులు ల్యాబ్ లో పరీక్షలు చేయించుకొని రిపోర్టులు వచ్చేసరికి వైద్యుడు ఉంటాడో, ఉండడో తెలియని పరిస్థితి నెలకొంది. డాక్టర్లు ఎంచుకున్న ప్రైవేట్ క్లినిక్ లో మాత్రం నిమిషాలు వ్యవధిలో టెస్టులు రిపోర్టులు చేయించి సొమ్ము చేసుకుంటున్నారు.

- ఉన్నతాధికారులు, మంత్రులు మాట లెక్క చేయని వైద్యులు... ఓ పక్క ప్రభుత్వం పేద ప్రజలకు సరైన వైద్యం అందించే విధంగా కొన్ని కోట్ల రూపాయలతో వ్యర్చించి ప్రభుత్వ ఆసుపత్రులు అభివృద్ధి చేస్తుంటే... మరోపక్క వైద్యులు అందుకు భిన్నంగా తమ విధులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారులు, మంత్రులు ఎన్నిసార్లు పరిశీలించిన టెక్కలి జిల్లా ఆసుపత్రి పరిస్థితి ఒకటి రెండు రోజులు మాత్రమే మార్పు జరిగి, యధావిధిగా ఈ పద్ధతినే కొనసాగిస్తున్నారు... ఎన్నిసార్లు మంత్రి పరిశీలించిన, ఉన్నత అధికారులు సమావేశాలు పెట్టిన ఇక్కడ వైద్య సిబ్బంది తీరు మాత్రం మారటం లేదని రోగుల కుటుంబీకులు అంటున్నారు. ఉన్నతాధికారుల, మంత్రి మాటలు అంటే వైద్యులకు వైద్యసిబ్బందికి లెక్క లేదేమోనని తెలియడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

- ఆస్పత్రి పనితీరు మారాలంటే... ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు ప్రైవేట్ క్లినిక్స్‌లో పనిచేయకుండా ఉంటే ఆసుపత్రి తీరు మారుతుందని రోగులు కోరుకుంటున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు చేస్తున్నవారు పక్క జిల్లాల ప్రాంతానికి చెందిన వారైతేనే ఈ జిల్లా ఆసుపత్రి పనితీరు మారుతుందని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

పారిశ్రామిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

ఎంఎస్ఎంఈ, డి.జి.ఎం ప్రసాద్‌రెడ్డి

విశాలాంధ్ర - నరసన్నపేట : విద్యార్థులు చదువుతో పాటు పారిశ్రామిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలని ఎం.ఎస్.ఎం.ఈ(సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ) టెక్నాలజీ సెంటర్, డిప్యూటీ జనరల్ మేనేజర్, ప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక పద్మావతి జూనియర్ కళాశాలలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన పారిశ్రామిక సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పారిశ్రామిక నైపుణ్యాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలని, అప్పుడే వారికి వాస్తవ-ప్రపంచ అనుభవం లభిస్తుందని తెలిపారు. టెక్నాలజీ సెంటర్ల ద్వారా చిన్న పరిశ్రమలకు మరింత ఊతం ఇవ్వటం ఎం.ఎస్.ఎం.ఈల ప్రధాన లక్ష్యమన్నారు. అనంతరం టెక్నాలజీ సెంటర్ డిప్యూటీ డైరక్టర్, ఎం.కాలిబ్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ పరిశ్రమలకు అవసరమైన నిపుణులైన మానవ వనరులను తయారుచేయటమే ధ్యేయంగా ఈ స్కిల్ సెంటర్ పనిచేస్తుందని తెలిపారు. ఈ సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు ఎం.ఎస్.ఎం.ఈ అధికారులు ధృవపత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో టెక్నాలజీ సెంటర్ ప్రిన్సిపాల్, డా.కే.మురళీ కృష్ణ, పద్మావతి కళాశాలల డైరక్టర్, సిహెచ్.దుర్గాప్రసాద్, వ్యక్తిత్వ వికాస నిపుణులు, డా.మాకేనా సతీష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులు అపూర్వ కలయిక

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : మండలం శివ సాగర్ బీచ్ సమీపంలో ఉన్న శ్రీ నీల కంటేశ్వర ఆలయం ఆవరణలో ఆదివారం అక్కుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 96-97 విద్యా సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు వనభోజనం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ విద్యార్థి దశలో ఉన్నప్పుడు జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. సుదీర్ఘ ప్రాంతాల నుండి వచ్చిన తమ స్నేహితులు చూసి ఒకరినొకరు అభినందించుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పాఠశాల విద్యా సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

విశాలాంధ్ర - ఆమదాలవలస : జీవో 117 సవరణలో లోపాలను మార్చుట గురించి ఆమదాల వలస శాసనసభ్యులు కూన రవికుమార్ కి వినతి పత్రం అందించారు. మోడల్ ప్రైమరీ స్కూల్ పంచాయతీ కేంద్రంగా ఏర్పాటు చేయడం మంచి శుభ పరిణామని కాకపోతే సమీప పాఠశాలల నుంచి మూడు, నాలుగు, ఐదు తరగతులను మోడల్ ప్రైమరీ స్కూల్లో కలపకుండా వాటిని యధావిధిగా పాత పద్ధతిలో ప్రైమరీ స్కూల్ గానే కొనసాగించాలని మో డల్ ప్రైమరీ స్కూలు పంచాయతీ కేంద్రంగా ఉండా లని అప్ గ్రేడ్ కాకుండా మిగిలిన యూపీ స్కూలును యదావిధిగా కొనసాగించాలని అన్ని ఉన్నత పాఠశా లలో హెడ్మాస్టర్, పీఈటీ పోస్టులు ఉండాలని ఎంటిఎస్ ఉపాధ్యాయులకు పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని ఎస్టీయూ జిల్లా నాయకత్వం ఎమ్మెల్యే రవికుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. ఉపాధ్యాయ సమస్యలను విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అధ్య క్షప్రధాన కార్యదర్శిలు ఎస్.వి.రమణ మూర్తి, జి.రమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.శ్రీనివాసరావు, జి.శ్రీనివాసరావు, కె.తేజేశ్వరరావు, ఎ.జగన్, ఎమ్. తేజేశ్వరరావు, డి.వి. యన్ పట్నాయక్, జాక శ్యాం సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

గత జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ పూర్వ విద్యార్థులు

విశాలాంధ్ర - కవిటి : తాము చదువుకున్న పాఠశాలకు చేరి ఆనాటి రోజులు గుర్తు చేసుకుంటూ పూర్వ విద్యార్థులు సందడి చేశారు. ఈ మేరకు ఆదివారం బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987-88 విద్యా సంవత్సరపు 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. 37 సంవత్సరాలు అనంతరం కలుసుకున్న విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని సంతోషంగా గడిపారు. అలనాటి విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులు పూడి బాలయ్య, రంగనాథం, ఉమామహేశ్వరరావు, స్టాలిన్, శంకర్రావు, స్థానిక ప్రధానోపాధ్యాయులు ఎస్.రామ కృష్ణను సగౌరవంగా సన్మానాలు నిర్వహించి గురు భక్తి చాటుకున్నారు. విద్యార్థులు పిల్లా పాపలతో ఆడి పాడి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. 37 ఏళ్ల తరువాత ఉన్నత స్థానాలకు చేరుకున్న విద్యార్థులను చూసిన గురువులు, అమితంగా ఆరాధించే గురువులను చూసి విద్యార్థులు ఆనందంతో పరవశించిపోయారు.

పంచాయతీని పరిశుభ్రంగా ఉంచండి

ప్రజలకు కార్యదర్శి లక్ష్మి సూచనలు

విశాలాంధ్ర - జలుమూరు : పచ్చదనం పరిశుభ్రత గ్రామస్థాయిలో పారిశుధ్య కార్యక్రమాలపై ప్రభుత్వం ఎన్ని చేపడుతున్నప్పటికీ ప్రజల సహకారం ఉండాలని మండల కేంద్ర సారవకోట సచివాలయ పంచాయత కార్యదర్శి లక్ష్మి ప్రజలను కోరారు. మండల కేంద్రంలో పారిశుద్యం నివారణ చెత్త ఎత్తే వాహనాలతోపాటు అనేక వసతులు ఉన్నప్పటికీ వీధుల్లో చెత్త చెదారం చేస్తున్నారని, ప్రజలు ఆలోచించి మన గ్రామం మనం మంచిగా చేసుకోవాలని ఆమె ప్రజలను కోరారు. అలాగే వీధుల్లోకి వెళ్లి పరిసరాల పారిశుభ్రతపై అవగాహన కల్పించారు.

ఆదిత్యుని దర్శించుకున్న ముగ్గురు హైకోర్టు జడ్జిలు

విశాలాంధ్ర - అరసవల్లి : ప్రత్యక్షదైవం ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్య నారాయణ స్వామిని ఆదివారం ఉదయం తెలంగాణ, హైకోర్టు జడ్జిలు ముగ్గురు టి. వినోద్ కుమార్, కె.లక్ష్మణ్, జె.శ్రీనివాసరావులు కుటుంబ సమేతంగా ముగ్గురు హైకోర్టు జడ్జిలు కలిసి దేవాలయంనకు విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర్ శర్మ ఘనంగా స్వాగతం పలికారు తదుపరి ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. వారికి ఆలయ ఈవో శ్రీ స్వామి వారి ప్రసాదాలను స్వామి వారి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సబ్-జడ్జి(పీఆర్వో) యుగంధర్, డీఎల్ఎస్ఏ సెక్రటరీ సన్యాసి నాయుడు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో వేమన జయంతి

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : జనవరి 19 వ తేదీన యోగి వేమన జయంతి సందర్భంగా ఆదివారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పి (అడ్మిన్) కెవి రమణ వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పి మాట్లాడుతూ సమాజంలోని అన్ని సమస్యలను భిన్న కోణాల్లో దర్శించి ఆ వైశిష్ట్యాన్ని వేమన తన పద్యాలలో ప్రదర్శించాడని కొనియాడారు. ఎంతో లోతైన భావాన్ని కూడా సరళమైన భాష, చక్కటి పద జాలం, ఉదాహరణలతో హృదయానికి హత్తుకునేలా వేమన పద్యాల రూపంలో సమాజానికి అర్థం అయ్యే రీతిలో చెప్పారని పేర్కొన్నారు. ఈ జయంతి వేడుకలో ఆర్మ్డ్ రిజర్వ్ డిఎస్పీ ఎల్. శేషాద్రి, ఆర్ఐ కె. నర్సింగా రావు, కార్యాలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

స్నేహ బంధం ఎంత మధురం.. కుటుంబానికి అండగా పూర్వ విద్యార్థులు

విశాలాంధ్ర - పోలాకి : నాడు మేము పూర్వ విద్యార్థులము, నేడు మా కలయిక ఎంతో మధురమని విద్యార్థి జయవర్ధన్ అన్నారు. మండలంలో దీర్ఘాసి హై స్కూల్లో చదివిన విద్యార్థిని విద్యార్థులు నేడు వాట్సాప్ పుణ్యమా అంటూ అందరూ గ్రూపులో క్షేమ సమాచారం తో పాటు బాల్యం యొక్క గుర్తులు తలుచుకొని ఆనందపడ్డారు. జనవరి 17వ తేదీన 2002 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటుతో చేసుకొని దీర్ఘశి హైస్కూల్లో మరల కలయిక అప్పటి తీపి జ్ఞాపకాలు తలుచుకొని ఆనందానికి హద్దులు లేవన్నారు. కొంతమంది ఉద్యోగులు, మరి కొందరు వ్యాపారస్తులు, మరి కొందరు వివిధ ప్రైవేట్ సంస్థల్లో మంచి హెూదాల్లో, మరి కొంత మంది వ్యవసాయాలు చేస్తూ ఉన్నతంగా బ్రతుకు పంచుకున్నారు. తన మిత్రుడు అనారోగ్యము తో మరణించడంతో మిత్రుల హృదయం కలచవేసింది. వెంటనే 30 వేల రూపాయలు పోస్ట్ ఆఫీస్‌లో ఫిక్స్ డిపాజిట్ చేశారు. అంతటితో ఆగకుండా మిత్రుడికి ఆడపిల్ల ఉన్న విషయం తెలియడంతో మరో 25.వేలు పెట్టి బంగారం కొని మిత్రుడు భార్యకి పూర్వ విద్యార్థులు అందజేశారు. మిత్రులు ఆపదలో ఉంటే సహాయం అందించడం ఆనందం గా ఉందని మిత్ర బృందం తెలపడం గొప్ప విషయం అని కష్టం వస్తే ఒకరికొకరు సహాయ పడడంలో ఎంతో ఆనందం ఉందన్నారు. అదే కష్టాన్ని గ్రామస్తులు గాని స్నేహితులు గాని తల ఒక చేయి అందిస్తే కష్టం నుండి మనిషిని గట్టెక్కించ వచ్చని ఈ కలయిక కలకాలం ఉంటుందని ఆపదలో ఉన్న మిత్రులకు అండగా ఉంటామని తెలిపారు.

ఉర్లం శివతేజకు 'లేఖ అవార్డ్' ప్రశంసలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : లేఖ అవార్డ్స్ సభ్యులకు ధన్యవాదాలని, శ్రీకాకుళం జిల్లా నుండి సామాజిక సేవలకు గుర్తింపు నివ్వటం ఆనందంగా ఉందని, నా పేరును ప్రతిపాదించిన జిల్లా ప్రముఖులకు ప్రత్యేక కృతజ్ఞతలని లేఖ కీర్తి రత్న ప్రశంస గ్రహీత ఉర్లం.శివతేజ తెలిపారు. ఈ సందర్భంగా లేఖా అవార్డ్స్ నిర్వాహకులు మాట్లాడుతూ శ్రీకాకుళం నుండి ఉర్లం.శివతేజ చేస్తున్న నిస్వార్థ, నిరంతర సేవల కోసం ప్రముఖులు ప్రతిపాదించటంతో ప్రశంసా పత్రాన్ని అందించామని, లేఖ వార్షిక అవార్డులు 2024 కార్యక్రమంలో లేఖ కీర్తి రత్నకు నామినేట్ చేయబడిన మీ సేవ, కృషి, విజయాలకు గుర్తింపుగా అందించటం గొప్పగా భావిస్తున్నామని, మీ నిబద్ధత, శ్రేష్ఠత, మా అందరికీ స్ఫూర్తినిచ్చాయన్నారు. ఈ సందర్భంగా ప్రశంసా పత్రాన్ని లైన్స్ క్లబ్ శ్రీకాకుళం మెంటర్ నటుకుల.మోహన్, శివతేజకు అందించి శుభాకాంక్షలు తెలిపారు. తల్లితండ్రులతో పాటు లైన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షులు డా. బొడ్డేపల్లి.సురేష్, జోన్ చైర్మన్ పొన్నాడ.రవి కుమార్, డిసి బి. దేవభూషన్, సెక్రటరీ డా. పైడి సింధూర, శ్రీకాకుళం జేసీఐ మెయిన్ సభ్యులు, మానవత స్వచ్ఛంద సంస్థ శ్రీకాకుళం, నగర ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, మిత్రులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లెన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ మెంటర్ నటుకుల.మోహన్, లైన్ డా.ఎం.కె.మిశ్రో, సభ్యులు ఈనాడు ఈశ్వర్ రావు, పొడుగు.చరణ్, డా. పైడి ప్రదీప్, సి.హెచ్.గణపతి తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా పడి ఉన్న జలుమూరు పోలీస్ క్వార్టర్స్

విశాలాంధ్ర - జలుమూరు : రెండు దశాబ్దాల క్రితం మండల కేంద్రం జలుమూరు పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న సిబ్బంది కోసం ప్రభుత్వం గృహాలను మంజూరు చేసింది. ప్రస్తుతం అక్కడ ఉన్న పది క్వార్టర్స్ కూడా వినియోగం లేకుండా నిరుపయోగంగా పడి ఉన్నాయి. చుట్టూ జంగిల్ ఉన్నందున విష సర్పాలు తిరుగుతున్నందున కుటుంబ సభ్యులు బాధపడుతున్నందున ఖాళీ చేసినట్లు తెలిసింది. ముఖ్యంగా చిన్నపాటి వర్షం వస్తే కాలనీ కారిపోతుందని తెలిపారు. లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించి, స్థలాన్ని సేకరించిన ప్రభుత్వం వీటిని పరిశీలించి పాత భవనాలు తొలగించి కొత్త భవనాలు నిర్మిస్తే సిబ్బందికి వినియోగపడుతుందని పలువురు కోరుతున్నారు.